



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఎన్టీఆర్ కృష్ణా

సోమవారం 13 అక్టోబర్ 2025 పేజీలు 8


# నగరంలో గ్రేట్ అమరావతి షాపింగ్ ఫెస్టివల్..

**ఈ నెల 13 నుంచి వారం రోజుల పాటు నిర్వహణ**

**ఇటు వినియోగదారులకు, అటు వ్యాపారులకు డబుల్ ప్రయోజనాలు**

**జీఎస్టీ సంస్కరణలతో జిల్లా ప్రజలకు రూ.250 కోట్లు - రూ. 300కోట్లు ఆదా**

**ప్రతి కుటుంబానికీ నెలకు దాదాపు రూ. 6 వేలు నుంచి రూ.12వేలు ఆదా**

**సమష్టి భాగస్వామ్యంతో షాపింగ్ ఉత్సవాన్ని విజయవంతం చేద్దాం**

**సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ - సూపర్ ఫెస్టివల్‌పై ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**




**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 12, మేజర్ న్యూస్ :** సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్‌తో ఇటు వినియోగదారులకు అటు వ్యాపారులకు సూపర్ ప్రయోజనాలు కలుగుతాయని.. ప్రతి కుటుంబానికీ, ప్రతి వ్యాపారానికీ ఎంతో మేలు జరుగుతుందని.. జీఎస్టీ 2.0 సంస్కరణలతో ప్రజలకు జరుగుతున్న ప్రయోజనాలపై అవగాహన కల్పించే క్రమంలో ఈ నెల 13 నుంచి 19వ తేదీ వరకు గ్రేట్ అమరావతి షాపింగ్ ఫెస్టివల్ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ ప్రచార కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ, జిల్లా అధికార యంత్రాంగం, విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నగరంలోని పున్నమిఘాట్ – బెరం పార్కులో జరిగే గ్రేట్ అమరావతి షాపింగ్ ఫెస్టివల్‌పై కలెక్టర్ లక్ష్మీశ.. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, వాణిజ్య పన్నుల శాఖ అధికారులతో కలిసి ఆదివారం కలెక్టరేట్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ వాణిజ్యం, వినోదానికి వేదికగా నిలిచే షాపింగ్ ఫెస్టివల్‌లో వ్యాపారులు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, హస్తకళాకారులు.. ఇలా వివిధ వర్గాలవారు తమ స్టాళ్లను ఏర్పాటుచేసుకొని బ్రాండ్ ప్రమోటింగ్ చేసుకోవచ్చన్నారు. వ్యాపార, వాణిజ్య సంస్థలు జీఎస్టీ ప్రయోజనాలు కల్పించడంతో పాటు దీపావళి పండగ సందర్భంగా ప్రత్యేక ఆఫర్లు, రాయితీలు ప్రకటిస్తాయన్నారు. మెగా లక్కీ డ్రాలతో పాటు ఉత్తమ స్టాళ్లకు అవార్డులు కూడా అందించనున్నట్లు వెల్లడించారు. దాదాపు 100 స్టాళ్లతో ఏర్పాటుచేసే ఈ ఫెస్ట్‌లో జీఎస్టీ సంస్కరణల ఫలాలపై మేధోమథన చర్చలు, సమావేశాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రతిఒక్కరూ భాగస్వాములై ఈ ఫెస్ట్‌ను విజయవంతం చేయాలని, స్థానిక వ్యాపారులు, ప్రజలు ఫెస్ట్‌ను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ కోరారు.

**సూపర్ జీఎస్టీతో ప్రతి కుటుంబానికి రూ. 12 వేల వరకు ఆదా**

సూపర్ జీఎస్టీతో రాష్ట్ర ప్రజలకు దాదాపు రూ. 8 వేల కోట్లు, జిల్లా ప్రజలకు రూ. 250 కోట్లు – రూ. 300 కోట్లు ఆదా అవుతుండగా ప్రతికుటుంబానికి నెలకు రూ. 6 వేలు నుంచి రూ. 12 వేల వరకు ఆదా అవుతుందని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు.


మిగతా 2లో




# ఉపాధ్యాయుల కార్ఖానా అవనిగడ్డ

**విద్యారంగ చరిత్రలో అవనిగడ్డకు ప్రత్యేక స్థానం**

**275మంది డీఎస్సీ -2025 ఉపాధ్యాయులకు ఎమ్మెల్యే మండలి ఆధ్వర్యంలో సన్మానం**

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** అద్వితీయ ఉపాధ్యాయులను తయారుచేసే కార్ఖానాగా అవనిగడ్డ ప్రత్యేక గుర్తింపు సాధించిందని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో డీఎస్సీ శిక్షణ ద్వారా విద్యా రంగ చరిత్రలో అవనిగడ్డ ప్రత్యేక స్థానం, గుర్తింపు దక్కించుకుందన్నారు. ఆదివారం స్థానిక గాంధీక్షేత్రంలో నియోజకవర్గ మెగా డీఎస్సీ -2025 ఉపాధ్యాయులు 275మందికి ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు


మిగతా 2లో...



2

నేడు పీజీఆర్ఎస్


**మునిగిపోతున్న యువకులను కాపాడిన మెరైన్ సిబ్బంది**


వివరాలు 5లో


**ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలుచేస్తున్న కూటమి**


వివరాలు 4లో

(మొదటిపేజీ తరువాయి)



### ఉపాధ్యాయుల కార్ఖానా అవనిగడ్డ



శీల సంపన్నులైన విద్యార్థులను తీర్చిదిద్ది దేశానికి ఉత్తమ పౌరులను అందించాలని పిలుపునిచ్చారు. సమాజాన్ని తీర్చిదిద్దే మహోన్నత వృత్తిలో అడుగుపెడుతున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. అభివృద్ధి, సంక్షేమంతో ఉద్యోగ కల్పన కూడా ప్రధానమని, ఈ దిశగా కూటమి ప్రభుత్వం ఆలోచించి 16వేల కుటుంబాలకు మేలు చేస్తూ మెగా డీఎస్సీ అమలు చేసిందన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్లు డీఎస్సీ ఇవ్వకపోవటంతో అవనిగడ్డలో డీఎస్సీ శిక్షణ కోసం కుటుంబాలను, భార్య పిల్లలను వదిలి వచ్చిన వారెందరో పొలం పనులు సైతం చేసుకుని డీఎస్సీ కోసం ఎదురుచూసిన వారి సాధక బాధకాలు తాను ప్రత్యక్షంగా చూసానన్నారు. ఎన్నికల్లో అవనిగడ్డ వచ్చిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కు, యువగళం పాదయాత్రలో నారా లోకేష్ కు డీఎస్సీ అభ్యర్థులు చేసిన విజ్ఞప్తి మేరకు ఎన్నికల ముందు చంద్రబాబు తాము అధికారంలోకి వస్తే మొదటి సంతకం మెగా డీఎస్సీపై పెడతామని హామీ ఇచ్చారని, అందుకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీపై సీఎం చంద్రబాబు మొదటి సంతకం చేసి అమలు చేసి హామీ నిలబెట్టుకున్నారన్నారు. తమ కష్టం, శ్రమ, కృషి, ప్రతిభతో డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించిన వారిని అభినందించారు. జిల్లాలో 1,208 మంది ఉద్యోగాలు సాధిస్తే అవనిగడ్డ నియోజకవర్గంలోనే 275మంది ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించడం గర్వకారణం అన్నారు. భారతదేశానికి స్వతంత్రం కావాలని తొలిసారి ఎలుగెత్తి చాటిన లోకమాన్య బాల గంగాధర్ తిలక్ దేశానికి స్వాతంత్ర్యం వస్తే తాను ఉపాధ్యాయుడిని అవుతానని ముందుగానే చెప్పి ఎలాంటి పదవులు ఆశించకుండా ఉపాధ్యాయుడిగా ఉత్తమ పౌరులను దేశానికి అందించారన్నారు. ఆయన స్ఫూర్తితో నేటి తరం ఉపాధ్యాయులు పని చేయాలని పిలుపునిచ్చారు.

జిల్లా విద్యాశాఖ అధికారి పీవీజే రామారావు మాట్లాడుతూ డీఎస్సీ ఉపాధ్యాయులకు దీపావళి ముందే వచ్చిందన్నారు. ఎన్నో నిద్ర లేని రాత్రులు గడిపి ఏళ్ల తరబడి శ్రమించి టీచర్ పోస్టులు సాధించిన వారు అదృష్టవంతులు అని, అవనిగడ్డ వారు మరింత అదృష్టవంతులు అన్నారు. దివిసీమ నేలలోనే మహత్యం ఉందన్నారు. ఉమ్మడి రాష్ట్ర విద్యా శాఖ మంత్రి స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు నడయాడిన నేలపై, దివిసీమలో ఆయన చూపిన బాటలో అవనిగడ్డలో డీఎస్సీ శిక్షణ ప్రోత్సహిస్తూ ఒక మంచి వాతావరణం సృష్టించిన ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ అండలో మరింత మంది టీచర్లు కావాలని కోరారు. ఇప్పటికే ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వ ఉపాధ్యాయులు ఎక్కువ మంది అవనిగడ్డలో శిక్షణ పొందిన వారే కావటం గర్వకారణం అన్నారు. తాజాగా ప్రభుత్వ ఉపాధ్యాయులైన ప్రతి ఒక్కరూ ఇదే దీక్షతో పని చేయాలని పిలుపునిచ్చారు. మెగా డిఎస్సి 2025 ద్వారా ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించిన ప్రతి ఒక్కరు తాము పనిచేసే పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెంచేందుకు కృషి చేయాలని సూచించారు. తద్వారా ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలని కోరారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారి పెనుముడి సాయిబాబు మాట్లాడుతూ ఈ స్థాయిలో డీఎస్సీ ఉపాధ్యాయులను సత్కరించే కార్యక్రమం మరెక్కడా జరగలేదన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, ప్రగతి డీఎస్సీ కోచింగ్ సెంటర్ చైర్మన్ పూర్ణచంద్రరావు, విద్యానికేతన్ డీఎస్సీ కోచింగ్ సెంటర్ చైర్మన్ పండ్రాజు లంకమ్మ ప్రసాద్, ఎంఈఓలు జీ.ఎన్.బీ గోపాల్, టీవీఎం రామదాసు, శివశంకర్, నాంచారయ్య, శ్రీకాంత్, అన్నపరెడ్డి పిచ్చియ్య, పీ.వెంకటేశ్వరరావు, ఏవీ రమణ, మోమిన్, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి కనకారావు, డీపీఆర్టీయు జిల్లా అధ్యక్షులు జివిఎస్ పెరుమాళ్లు, ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివరావు, పి.ఆర్.టి.యు జిల్లా నాయకులు వి.వి.ఎస్.ఆర్ వర్మ, విశ్రాంత ఉపాధ్యాయులు గుడిసేవ విష్ణుప్రసాద్, కూనపరెడ్డి చంద్రశేఖర్, ప్రభుత్వ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో గ్రేట్ అమరావతి షాపింగ్ ఫెస్టివల్..







(మొదటిపేజీ తరువాయి)

ఎలక్ట్రానిక్స్, గృహోపకరణాలపై గతంలో 28 శాతం జీఎస్టీ ఉండగా జీఎస్టీ 2.0 సంస్కరణలతో అది 18 శాతానికి తగ్గిందన్నారు. సోలార్ వాటర్ హీటర్లు, కుట్టు మిషన్లు, వాకీటాకీలపై గతంలో 12 శాతం ఉన్న జీఎస్టీ నేడు 5 శాతానికి తగ్గిందని.. అదేవిధంగా సబ్బులు, టూత్‌పేస్టులు, వంటనూనెలు, డిటర్జెంటులు వంటి నిత్యావసర ఎఫ్ఎంసీజీ వస్తువులపై గతంలో 18 శాతం జీఎస్టీ ఉండగా అది 5 శాతానికి తగ్గిందని వివరించారు. బీమా, ఆరోగ్య పాలసీలపై గతంలో 18 శాతం జీఎస్టీ ఉండగా అది నేడు సున్నా శాతం అయిందన్నారు. హస్తకళల ఉత్పత్తులు, టెక్స్‌టైల్స్‌పై 12 శాతం ఉన్న జీఎస్టీ అయిదు శాతానికి తగ్గిందని.. మిక్సీలు, కుక్కర్లు, గ్రైండర్లు, ఫ్యాన్లు వంటి వస్తువులపై గతంలో 18 శాతం జీఎస్టీ ఉంటే అది అయిదు శాతానికి తగ్గిందని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు.

సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్‌పై సమాచారం పొందాలన్నా, ఎవరైనా పాత ధరలకే వస్తువులు అమ్ముతున్నా కలెక్టరేట్‌లోని 9154970454 కమాండ్ కంట్రోల్ రూమ్ నంబరుకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ఈ సమావేశంలో వాణిజ్య పన్నుల శాఖ డిప్యూటీ కమిషనర్ జహీర్, అసిస్టెంట్ కమిషనర్ ప్రజ్ఞా రాధిక, జిల్లా పరిశ్రమల అధికారి పి.మధు తదితరులు పాల్గొన్నారు.

# దివిసీమ ఉపాధ్యాయ శిక్షణతో కృష్ణారావు వెలుగులు నింపారు

### కృష్ణారావుకు 1976-79 ఉపాధ్యాయ శిక్షణ కేంద్రం విద్యార్థుల ఘన నివాళి

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** నాడు కృష్ణారావు ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ శిక్షణ స్ఫూర్తితో నేడు దివి తాలూకాలో అత్యధిక సంఖ్యాకులు ఉపాధ్యాయులయ్యారని విశ్రాంత ఉపాధ్యాయులు జీవీ తాతారావు అన్నారు. ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి, తెలుగు భాష అభివృద్ధి ప్రదాత స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు శత జయంతి వేడుకలు అవనిగడ్డలో ఘనంగా జరుగుతున్నాయి. ఆదివారం అవనిగడ్డ వంతెన సెంటరులో ఎంవీ కృష్ణారావు విగ్రహానికి 1976–79 మధ్య అవనిగడ్డ జూనియర్ కళాశాలలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రిగా మండలి వెంకట కృష్ణారావు ఏర్పాటు చేసిన టీచర్స్ ట్రైనింగ్ సెంటర్ ద్వారా శిక్షణ పొంది ప్రభుత్వ ఉపాధ్యాయులైన విశ్రాంత ఉపాధ్యాయులు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్ కలిసి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఎంవీ కృష్ణారావు 1976–79 మధ్య అవనిగడ్డలో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ శిక్షణ కేంద్రం తమ జీవితాన్ని మలుపు తిప్పిందన్నారు. రాష్ట్ర విద్యా శాఖ మంత్రిగా తన ప్రాంత యువతకు మేలు చేయాలనే సంకల్పంతో ఎంవి కృష్ణారావు ప్రవేశపెట్టిన ఉపాధ్యాయ శిక్షణ ద్వారా తాము ఉద్యోగాలు సాధించి తాము జీవితంలో ఉన్న స్థితి నుంచి ఉన్నత స్థితికి వెళ్లేందుకు కారకులయ్యారన్నారు. ఒక మంత్రిగా తన ప్రాంత నిరుద్యోగ యువత కోసం ఇంతకంటే మంచి మేలు చేసిన నాయకులు ఎవరూ లేరన్నారు. తాము జీవితకాలం కృష్ణారావును స్మరించుకుంటున్నామన్నారు. ఆ మహనీయుడు ఆనాడు ఏర్పాటుచేసిన ఉపాధ్యాయ శిక్షణ ద్వారా ఎంతోమంది నిరుపేద మధ్యతరగతి వర్గాల యువత తమ జీవితాల్లో ఎదుగుదలను సాధించగలిగారని తెలిపారు. మండలి వెంకట కృష్ణారావు శత జయంతి కమిటీ, గాంధీ క్షేత్రం, మండలి అభిమానుల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు కే.పోతయ్య, ఎల్.ఎన్.రాఘవయ్య, టి.జే.వి.ఎల్.నరసింహారావు,








కె.ఎస్.ఎన్.ప్రసాద్, ఎస్.సూర్యనారాయణ, టీ.ఎస్.పెరుమాళ్లు, వి.రమణ మూర్తి, టి.అర్జున్ రావు, కే.సుబ్బారావు, ఎం.వి.కృష్ణారావు, గాదే బసవేశ్వర రావు, జి.వెంకటేశ్వరరావు, పి.నరసింహారావు, లంకా గంగాధరశాస్త్రి, బి.ప్రభాకర్ రావు, కె.చంద్రశేఖరరావు, ఎస్.శ్రీదేవి, ఎమ్మెస్సార్ లక్ష్మి, వీవీవీ అమల కుమారి, వి.రాజేశ్వరరావు, కే.సుబ్రహ్మణ్యం, జీవి తాతారావు, కె.వెంకటేశ్వరరావు, టిఎస్ఆర్కే ప్రసాద్, ఎల్ వి రాఘవయ్య, వై.రాజేంద్రప్రసాద్, బి సాంబశివరావు, వి.వీర రాజు, జే.శాంత కుమారి, ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, టీడీపీ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్, గాంధీ క్షేత్రం కార్యదర్శి మత్తి శ్రీనివాసరావు, టీడీపీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ, సొసైటీ చైర్మన్ యలవర్తి చిన్నా, యర్రంశెట్టి సుబ్బారావు, డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ ప్రసాద్, టీసీ అధ్యక్షులు రేపల్లె రవీంద్ర, న్యాయవాది బొప్పన వెంకట సుబ్రహ్మణ్యేశ్వర రావు, దివిసీమ లలిత కళా సమితి కార్యదర్శి కూనపరెడ్డి చంద్రశేఖర్, కూటమి నాయకులు ఘంటసాల రాజమోహనరావు (కన్నయ్య), మండలి రామ్మోహనరావు, దేగల రాఘవ, బాలు శ్రీనివాస్, యలవర్తి ఆది, విశ్వనాథపల్లి పాప, మత్తి శివపార్వతి, కమ్మిలి సాయిభార్గవ, మొగల్ మురాద్ బేగ్, బడే సుబ్బారావు, బచ్చు ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు

### ఈనెల 14వ తేదీన స్టాక్ ది రూమ్ కార్యక్రమం ప్రారంభం




**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** పుట్టిపెరిగిన ప్రాంతంలో సేవచేయాలనే లక్ష్యంతో చల్లపల్లిలో థాట్వేవ్ సాఫ్ట్వేర్ అండ్ సొల్యూషన్ కంపెనీని ప్రారంభించి గ్రామీణ ప్రాంతాల్లోని అనేకమందికి జీవనోపాధి అవకాశాలు కల్పిస్తున్న తాము ఇకనుంచి సేవా కార్యక్రమాలు సైతం ఈ ప్రాంతంలో నిర్వహించనున్నట్లు స్టాక్ ది రూమ్ ఫౌండర్, ఎన్నారై హంసిక తూము తెలిపారు. ఆదివారం స్థానిక థాట్వేట్ సాఫ్ట్వేర్ కంపెనీలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. మారుమూల గ్రామీణ ప్రాంతాల్లోని బాలికల ఆరోగ్యం, గౌరవం, సమాన అవకాశాలను కల్పించాలనే లక్ష్యంతో ఇప్పటి వరకూ అమెరికాలో మాత్రమే నిర్వహిస్తున్న స్టాక్ ది రూమ్ సేవలను దివిసీమ ప్రాంతంలో నిర్వహించనున్నట్లు చెప్పారు. స్టాక్ ది రూమ్ కార్యక్రమాన్ని అమెరికాలో విజయవంతంగా నిర్వహిస్తున్నామనీ, ఈనెల 14వ తేదీ నుంచి దివిసీమ ప్రాంతంలో కూడా ప్రారంభిస్తామన్నారు. కార్యక్రమంలో భాగంగా తొలివిడతగా అవనిగడ్డ నియోజకవర్గ పరిధిలోని ఇంటర్, డిగ్రీ చదివే 2500 మంది విద్యార్థినిలకు సుమారురూ.10లక్షల విలువ చేసే అత్యాధునికమైన ఆర్గానిక్ మెనురల్ ప్యాడ్స్ను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు ప్రకటించారు.

మెనూరల్స్ గురించి బాలికల్లో ఉన్న అపోహలను తొలగించేందుకు కూడా అవగాహన సదస్సులను నిర్వహిస్తామన్నారు. భవిష్యత్తులో ఈ కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్లి మరిన్ని ప్రాంతాలకు విస్తరించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు వివరించారు. సమావేశంలో థాట్వేవ్ సాఫ్ట్వేర్ అండ్ సొల్యూషన్స్ ఐఎన్సి సీఈవో రమేష్బాబు తూము డైరెక్టర్ కుంభా విజయలక్ష్మి, డైరెక్టర్ అండ్ ఆపరేషన్ హెడ్ ముమ్మారెడ్డి హరీష్, చల్లపల్లి బ్రాంచ్ మేనేజర్ అంబటి రాజేంద్ర, దుట్టా ఉమామహేశ్వరరావు, దుట్టా శివరామప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఫస్ట్స్ ఇన్ ఫ్రెండ్‌షిప్‌ను వేడుక చేస్తున్న హౌస్ ఆఫ్ మెక్‌డోవెల్స్ సోడా

**కొత్త 'యారోన్ వాలి బాత్ 2.0' ప్రచారంలో ప్రచారకర్త కార్తీక్ ఆర్యన్**

**ఈ ప్రచారం యారి స్ఫూర్తిని సంగ్రహిస్తుంది - ఉత్సాహం, గత స్మృతులు,**

**స్నేహితులతో పంచుకున్న మరపురాని మొదటి సంఘటనలను వేడుక చేసుకోవడం**




**విజయవాడ, అక్టోబర్ 12 మేజర్ న్యూస్ :** హౌస్ ఆఫ్ మెక్‌డోవెల్స్ సోడా, పబ్లిసిస్ గ్రూప్ ఇండియా టీమ్ స్పిరిట్‌తో భాగస్వా మ్యంతో, యారీని వేడుక చేసుకునే తన ప్రధాన తాత్వికత పొడిగింపు అయిన యారోన్ వాలి బాత్ 2.0 ను ఆవిష్కరించింది. 'కరో కుచ్ పెహ్లీ బార్ జబ్ సాత్ హెూన్ యార్' అనే టైటిల్ తో ఈ ప్రచారం స్నేహితులు కలిసి అనుభవించిన మరపురాని తొలి సంఘటనలను వేడుక చేసుకుంటుంది – జ్ఞాపకాలుగా మారే క్షణాలు, ఏళ్ల తరబడి తిరిగి చెప్పబడే కథలు, యారీ స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లే అనుభవాలు. ఇది మెక్ డోవెల్స్ సోడా ను ఉత్సాహభరితంగా, ఆకాంక్షాత్మకంగా ఉంచుతుంది, స్నేహితులను, మధుర క్షణాలను ఒక చోట చేర్చే ఫిజ్‌గా దాని స్థానాన్ని సుస్థిరం చేస్తుంది.

ఇంతకు ముందెన్నడూ ప్రయత్నించని భయానకమైన అనుభవాన్ని పొందడానికి సంకోచించే స్నేహితుడిని కార్తీక్ ప్రేరేపించడాన్ని ఈ చిత్రం చూపిస్తుంది – స్నేహం ప్రేరేపించే ధైర్యానికి ఇది ఒక రూపకం. తరువాతిది అంతా కూడా సరదాగా, శక్తితో కూడిన మాంటేజ్. దీనిలో కార్తీక్ చరిత్రలో అత్యంత ప్రసిద్ధమైన మొదటి కొన్నింటిని – చంద్రునిపై దిగడం నుండి సోషల్ మీడియాను కనిపెట్టడం వరకు – స్నేహం శక్తి ద్వారా సాధ్య మయ్యేలా తిరిగి ఊహించుకుంటాడు. ఈ హాస్య సన్నివేశాలు చిత్రానికి సరదాగా సాగే ఆకర్షణను ఇస్తాయి. స్నేహితులు కలిసి వచ్చినప్పుడు, అసాధ్యం కూడా అందుబాటులో ఉంటుందని ఇది చూపిస్తుంది.

"స్నేహం ఎల్లప్పుడూ హౌస్ ఆఫ్ మెక్‌డోవెల్స్ సోడాకు కేంద్ర బిందువుగా ఉంటుంది. యారోన్ వాలి బాత్ 2.0 తో మేం ఆ వారసత్వాన్ని కొత్త తరం కోసం ముందుకు తీసుకెళ్తున్నాం" అని డియాజియో ఇండియా వైస్ ప్రెసిడెంట్, పోర్ట్‌ఫోలియో హెడ్ – మార్కెటింగ్ వరుణ్ కూరిచ్ అన్నారు. "మనం స్నేహితులతో పంచుకునే మొదటి విషయాలు తరచుగా మమ్మల్ని ఎక్కువగా తీర్చిదిద్దుతాయి. నేటి యువత విజయానికి సంబంధిం చిన ము ఖ్యాంశాలను మాత్రమే కాకుండా ముఖ్యమైన అనుభవాలను కోరుకుంటు న్నారు. ఈ ప్రచారం ద్వా రా, ఆ మరపురాని కథలను కలిసి సృష్టించడానికి వారిని ప్రేరేపించాలనుకుంటున్నాం. కార్తీక్ దీనిని సజీ వంగా తీసుకువస్తుండటంతో, యారోన్ వాలి బాత్ 2.0 అనేది సాధారణ బ్రాండ్ ఫిల్మ్ కంటే ఎక్కువ. స్నేహా న్ని దాని నిజమైన రూపంలో వేడుక చేసుకోవడానికి, స్నేహం శక్తిని చాంపియన్ చేసే బ్రాండ్‌గా సంస్కృతి లో మన పాత్రను బలోపేతం చేయడానికి ఇది ఒక ఆహ్వానం" అని అన్నారు.

సాచి & సాచి ఇండియా చీఫ్ క్రియేటివ్ ఆఫీసర్ కార్తీక్ స్మేతాసెక్ మాట్లాడుతూ, "ఈ చిత్రం మెక్‌డోవెల్ 'యారి' వాగ్దానాన్ని తదుపరి తరం వినియోగదారుల కోసం తిరిగి అర్థం చేసుకోవడాన్ని వివరిస్తుంది. మేం ఒక శక్తివంతమైన దృక్పథంతో ప్రారంభించాం – మన మొదటిసారి అనుభవాలు అనేకం స్నేహితులతో జరుగు తాయి. ఈ సృజనాత్మక ఆలోచన అక్కడి నుంచే ఒక ఎత్తుకు చేరుకుంటుంది. అది 'యారి'కి చరిత్రలో ఒక గొప్ప వేదికను ఇచ్చింది, అంతేగాకుండా దానిని చమత్కారంతో, మనస్సులను స్పృశించేలా చేసింది" అని అన్నారు.

# ఈ దీపావళికి మ్యాటర్ నుంచి "22వ శతాబ్దపు స్మార్ట్ ఓనర్షిప్ ప్లాన్స్" లాంచ్




**విజయవాడ, అక్టోబర్ 12 మేజర్ న్యూస్ :** భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాల రంగంలో ముందంజలో ఉన్న మ్యాటర్ ఈ దీపావళికి కొత్తగా "22వ శతాబ్దపు స్మార్ట్ ఓనర్షిప్ ప్లాన్స్"ను ప్రకటించింది. ఇవి ఎలక్ట్రిక్ బైక్‌ను కొనడం మరింత సులభం, స్మార్ట్, అందుబాటులో ఉంచేలా రూపొందించబడ్డాయి. భారతదేశంలో లైఫ్‌టైమ్ బ్యాటరీ వారంటీ కలిగిన మొదటి బైక్ ఏరా ఇప్పటికే మంచి పేరు తెచ్చుకుంది. ఇప్పుడు మ్యాటర్, వాహనం ధర, బ్యాటరీ వినియోగ ఖర్చును వేరు చేసి, మీకు సరిపోయేలా కొత్త చెల్లింపు విధానాలను అందిస్తోంది. దీంతో, ఈవీ వాహనాలు భవిష్యత్తు వాహనాలే కాదు – తెలివైన, చవకైన ఎంపికలు కూడా! పర్యావరణానికి, ఖర్చులకు ఇది మంచిది. బిఇప్పుడు ఒక అద్భుతమైన బైక్, రెండు స్మార్ట్ ప్లాన్స్‌తోబి ..

**ఏరా – ప్రొడక్ట్ యాజ్ ఎ సర్వీస్**

ఏరా 5000ం బైక్‌ను కేవలం రూ.1.29 లక్షలకు సొంతం చేసుకోండి. బ్యాటరీ వినియోగానికి కేవలం రూ.1.16 ప్రతి కిలోమీటరుకు మాత్రమే చెల్లించండి. దీని వల్ల ముందుగా పెట్టాల్సిన మొత్తం తక్కువగా ఉంటుంది, అలాగే నెలవారీ ఖర్చు పెట్రోల్ బైక్ కంటే తక్కువగా ఉంటుంది.

**ఏరా – బై నౌ, పే ఫ్లెక్సీ లేటర్**

కార్డ్ లేదా యూ పిఐ ద్వారా సులభంగా బైక్ కొనండి, ఆకర్షణీయమైన క్యాష్‌బ్యాక్‌లు, నో కాస్ట్ ఈయంఐ లు కూడా లభ్యం. మిగతా మొత్తాన్ని చిన్న చిన్న వాయిదాలలో చెల్లించవచ్చు. దీంతో బైక్ కొనడం మరింత సులభం అవుతుంది.

**"22వ శతాబ్దపు స్మార్ట్ ఓనర్షిప్ ప్లాన్" ప్రయోజనాలు:**

లైఫ్‌టైమ్ బ్యాటరీ వారంటీ, ఆందోళన లేకుండా ప్రయాణం. భవిష్యత్తులో కొత్త మోడళ్లకు ఎక్స్ఛేంజ్ అవకాశం. మ్యాటర్ చార్జ్ హబ్‌ల్లో ఛార్జింగ్ సదుపాయం, యూపీఐ, కార్డులు, ఫైనాన్స్ ద్వారా సులభ చెల్లింపులు. మోహల్ లాల్‌భాయ్, వ్యవస్థాపకుడు, సీఈఓ, మ్యాటర్ గ్రూప్ మాట్లాడుతూ "ఏరా 5000+ , మా 22వ శతాబ్దపు ప్లాన్స్‌తో, ఎలక్ట్రిక్ వాహనాలు ఇక పర్యావరణానికి మాత్రమే కాకుండా, మీ ఖర్చులకు కూడా తెలివైన ఎంపికగా మారనున్నాయి. ఇప్పుడు వాహనానికి చెల్లించేది, బ్యాటరీ వినియోగానికి చెల్లించేది వేరు చేసుకోవచ్చు. అంటే, పెట్రోల్ బైకులతో పోలిస్తే ఎలక్ట్రిక్ బైకులు ఎప్పుడూ స్మార్ట్, చవకైన ఎంపిక." అని అన్నారు.

# జస్టిస్ గవాయ్ పై జరిగిన దాడిని రాజ్యాంగం మీద జరిగిన దాడిగా గుర్తించాలి

**విజయవాడ, అక్టోబర్ 12 మేజర్ న్యూస్ :** ధర్మ ముసుగులో అధర్మ వాదులు చేస్తున్న రాజ్యాంగ చట్ట వ్యతిరేక శక్తుల దాడులను తిప్పికొట్టాలని గన్నవరం నియోజకవర్గ ఎంఆర్పిఎస్ ఇంచార్జ్ మంద వేణు మాదిగ డిమాండ్ చేశారు ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల ప్రకారం నున్న గ్రామంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాలతో పాటు అన్ని కుల సంఘాలతో సమావేశం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ సిజె మీద దాడి చేసిన వ్యక్తిని వెంటనే అరెస్టు చెయ్యాలని దాడి వెనక ఉన్న శక్తులను గుర్తించి వారికి కూడా శిక్ష పడేలా స్వతంత్ర దర్యాప్తు చేయాలని ఇలాంటి సంఘటనలు జరగకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈనెల 13న కలెక్టర్ కార్యాలయము ముందు నిరసన 17న నియోజకవర్గంలోని అన్ని మండల కార్యాలయం ముందు నిరసన నిర్వహించి సెప్టెంబర్ 23న చలో అమరావతి జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న నున్న గ్రామం మాజీ సర్పంచ్ కర్రే విజయకుమార్ మాట్లాడుతూ దేశ అత్యున్నత న్యాయస్థాన ప్రధాన న్యాయమూర్తి పైనే దాడి జరిగితే సామాన్యుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు ఈ దాడిని సమాజంలో ప్రతి ఒక్కరు ఖండించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ విజయవాడ రూరల్ మండలం ఇంచార్జ్ కోక్కిలిగడ్డ కమల్ రాజు మాదిగ




ఎంఎస్పీ ఇన్చార్జ్ పురిటిగడ్డ దేవదాసు మాదిగ వి హెచ్పీ ఎస్ కృష్ణ జిల్లా అధికార ప్రతినిధి పచ్చిగ ళ్ళ భాస్కర్ మండల విహెచ్పిఎస్ నాయకులు నల్లమోతు కిషోర్ ఎంఆర్పిఎస్ నాయకులు కోంద్రు దాసు మాదిగ తెలుగుదేశం నున్న గ్రామ ఉపాధ్యక్షులు బోకినాల తిరుపతిరావు వివిధ పార్టీలకు చెందిన దళిత నాయకులు పరస చైతన్య తగరం విజయకుమార్ ఉయ్యూరు రాజశేఖర్ మున్నంగి రాజు గడ్డం బుల్లిబాబు చిలక అజయ్ మొదలగు వారు పాల్గొన్నారు.



## బసవయ్యను పరామర్శించిన ఎమ్మెల్యే కుమార్ రాజా

**పెదపారుపూడి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వానపాముల గ్రామంలో గ్రామ తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు మెండెం బసవయ్య ఇటీవల శస్త్ర చికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటుండగా పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా ఆయనను పరామర్శించారు. బసవయ్య ఇంటికి వెళ్లిన ఎమ్మెల్యే కుమార్ రాజా ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితి గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మల్లేశ్వరరావుకు నివాళులర్పించిన ఎమ్మెల్యే వర్ల



**పమిడిముక్కల మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని లంకపల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన ఘంటా మల్లేశ్వరరావు పెద్దకర్మ కార్యక్రమంలో పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. ఆదివారం లంకపల్లిలోని మల్లేశ్వరరావు స్వగృహంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ముందుగా మల్లేశ్వరరావు చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు పార్టీ నాయకులు ఘంటా సురేష్ కుమార్, కందిమళ్ళ సుబ్రహ్మణ్యేశ్వర రావు, నాదెళ్ళ సుబ్రహ్మణ్యం, తాతినేని రాహుల్, మైనేని నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## హ్యాపీ హోం గర్ల్స్ హాస్టల్‌కు ఫర్నిచర్ వితరణ చేసిన మైత్రి ఫౌండేషన్!



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నం మైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జిల్లా మైలవరం వాస్తవ్యులు, బెల్ రిటైర్డ్ ఉద్యోగి కీర్తిశేషులు మహమ్మద్ ఖాజా జ్ఞాపకార్థం,వారి భార్య ఖుర్షిద్ బేగం, కుమార్తె కైసర్ సుల్తానా ఆర్థిక సహకారంతో,హ్యాపీ హోం ఫర్ గర్ల్స్ హాస్టల్, నోబుల్ కాలనీ, మచిలీపట్నం వద్ద 10,000 రూపాయిలు విలువైన ఫర్నిచర్ వితరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. మైత్రీ సంస్థ అధ్యక్షులు వేణు కుమార్ మాట్లాడుతూ మానవత్వం మనిషికి ఉన్న గొప్ప విలువ.సేవ అనే పుణ్యకార్యం ద్వారానే మనం సమాజానికి వెలుగునిస్తాం. ఇలాంటి దాతృత్వ కార్యక్రమాలు మరెందరోకు ప్రేరణగా నిలవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ గౌరవాధ్యక్షులు వరప్రసాద్,గౌరవ సభ్యులు రమణ, బి.వి.రావు పాల్గొన్నారు. హాస్టల్ వార్డెన్ లతాకుమారి, దాత కుటుంబ సభ్యులకు, మచిలీపట్నం మైత్రి ఫౌండేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజలకు ఇచ్చిన వాగ్ధానాలు అమలుచేస్తున్న కూటమి ప్రభుత్వం

## పురిటిగడ్డలో అట్టహాసంగా సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభ



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** ప్రజలకు ఇచ్చిన వాగ్ధానాలను ఒకొక్కటిగా అమలు చేస్తూ కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి కృషిచేస్తోందని ఆర్టీసీ ఛైర్మన్, జిల్లా టీడీపీ అధ్యక్షులు కొనకళ్ల నారాయణరావు అన్నారు. చల్లపల్లి మండలం పురిటిగడ్డలో టీడీపీ ఆధ్వర్యంలో సూపర్ సిక్స్ సూపర్ హిట్ కార్యక్రమం ఆదివారం మధ్యాహ్నం అట్టహాసంగా జరిగింది. ముఖ్య అతిధిగా పాల్గొన్న ఆర్టీసీ చైర్మన్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీసీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న మం చిని ప్రజలకు తెలియచేయాలన్నారు. నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గింపుతో ప్రతి కుటుంబానికి నెలవారీ ఖర్చుల్లో డబ్బు ఆదా అవుతుందని తెలిపారు. అవనిగడ్డ నియోజకవర్గ టీడీపీ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ, కుయుక్తులు, అరాచకాలతో అధికారంలోకి రావాలనుకునే వ్యక్తి వైసీపీ అధినేత అని విమర్శించారు.

దుష్టపరిపాలనకు చరమగీతం పాడుతూ ప్రజలు ప్రతిపక్ష హోదా సైతం ఇవ్వకున్నా, కూటమి ప్రభుత్వంపై విషంచిమ్ముతూ, బుదరచల్లేందుకు ప్రయత్నిస్తూనే ఉన్నారనీ, వైసీపీ చర్యల పట్ల అప్రమత్తంగా ఉంటూ వాస్తవాలను ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియ చేయాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. కూటమి ప్రభుత్వం చేసు న్న అభివృద్ధిని ప్రజలకు చెబుతూ వైసీపీ విషప్రచారాన్ని తిప్పికొట్టాలన్నారు. దేశంలో ఫించన్ ను రూ.4 వేల నుంచీ రూ.15వేల వరకు ఇస్తున్న ప్రభుత్వం ఏపీలోని కూటమి ప్రభుత్వం ఒక్కటేనని తెలిపారు. రానున్న రోజుల్లో అవనిగడ్డ నియోజకవర్గంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి నేతలు ఏకపక్షంగా భారీ విజయం సాధించాలని ఆకాంక్షించారు. భారీఎత్తున సూపర్ సిక్స్. సూపర్ హిట్ సభను నిర్వహించిన టీడీపీ శ్రేణులను అభినందించారు.

చల్లపల్లి మండల టీడీపీ అధ్యక్షుడు మోర్ల రాంబాబు అధ్యక్షతన జరిగిన సభలో కార్పోరేషన్ల రాష్ట్ర డైరెక్టర్లు పైడిపాముల కృష్ణకుమారి, బోలెం నాగమణి, పైడిపాముల స్వప్న, ఎంపీపీ కోట విజయరాధిక, ఏఎంసీ ఛైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, ఎంపీటీసీలు రాజులపాటి అంకమ్మ, మాలెంపాటి శ్రీనివాసరావు, డీసీ ఛైర్మన్ నిడమానూరి దిలీప కుమార్, సొసైటీ ఛైర్మన్లు పెద్దిబోయిన హరనాథ్, గుత్తికొండ వంశీకృష్ణ, టీడీపీ నేతలు యార్లగడ్డ శ్రీనివాసరావు, కైతేపల్లి శ్రీనివాసరావు, మాతంగి వేణు, తొట్టెంపూడి చినరంగారావు, పరుచూరి సురేష్, దేవభక్తుని గోపాలకృష్ణ, రాజులపాటి జగదీష్, ముమ్మనేని నాని, మోర్ల శివ, కొర్రపాటి బుజ్జిమ్మలతోపాటు టీడీపీ నేతలు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు. పురిటిగడ్డ, నడకుదురు, యార్లగడ్డ గ్రామాల టీడీపీ నేతలు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. తొలుత పురిటిగడ్డ సెం టరులోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పార్టీ జెండాలను కొనకళ్ల, కనపర్తిలు ఎగురవేశారు. డప్పు కళాకారుల స్వాగతంతో ర్యాలీగా సభావేదిక వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా కొనకళ్ల, కనపర్తిలను గజమాలతో సన్మానించారు. కార్పోరేషన్ల డైరెక్టర్లుగా నియమితులైన కృష్ణకుమారి, నాగమణి, స్వప్నలను సత్కరించారు.

# వేరువేరు వివాహ వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే



**పామర్రు మేజర్ న్యూస్ :** మండలంలోని వేరువేరు గ్రామాల్లో ఆదివారం జరిగిన వివాహ వేడుకలలో స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. పామర్రు టౌన్ లో జరిగిన బుద్ధుల వెంకటేశ్వరరావు కుమారుడి వివాహ వేడుకలలో ఆయన పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.



అలాగే మండల పరిధిలోని కొండిపర్రు గ్రామ శివారు డిపి గూడెంలో జరిగిన కుంపటి నీలవేణి కుమారుని రిసెప్షన్ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులు రవీంద్రబాబు - సుశీల లను ఆశీర్వదించారు. ఈ వేడుకలలో పార్టీ నాయకులు చాట్ల రమేష్ వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# సన్ స్టార్ స్కూల్ ప్రాంగణంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం




**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** నగర పరిసర ప్రాంత ప్రజల ఆరోగ్యాభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని, విజ్ఞానవేత్త, మాజీ రాష్ట్రపతి డా. ఏ.పి.జె. అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకుని, స్థానిక సన్ స్టార్ స్కూల్ ప్రాంగణంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు.హ్యూమానిటీ ఫౌండేషన్ మానవత స్వచ్ఛంద సేవా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది.కంటి చూపు సమస్యలతో బాధపడుతున్న 200 మంది పైగా ప్రజలు కంటి వైద్య శిబిరానికి హాజరై, ఉచిత వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వారికి మందులు కళ్లజోళ్లు పంపిణీ



చేసారు.కంటి శస్త్రచికిత్స అవసరమైనవారిక ఉచితంగా ఆపరేషన్లు నిర్వహించనున్నట్లు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుడు డాక్టర్ జి. భాను మూర్తి తెలియజేశారు. హ్యూమానిటీ ఫౌండేషన్ మానవత స్వచ్ఛంద సేవా సంస్థ తరపున ఫౌండర్ నూర్జహాన్ మానవత స్వచ్ఛంద సేవా సంస్థ కృష్ణాజిల్లా విద్యా నిధి కన్వీనర్ పి. శ్రీరామ్,ముదిగొండ శాస్త్రి, వార్డు ఇంచార్జి కోటి కృష్ణా యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్. సల్మా బేగం డాక్టర్. భానుమూర్తి, గొర్రెపాటి గోపీచంద్, ప్రెసిడెంట్ కిషోర్, వైస్ ప్రెసిడెంట్ బి. అయ్యప్ప స్వామి స్టార్ కాలేజీ ప్రిన్సిపల్ ఆదిత్య పాల్గొన్నారు. సేవే మానవతా ధర్మం అని స్టార్ కాలేజ్ మెంటర్ శ్రీరామ్ అన్నారు. ప్రజా జీవితాల్లో వెలుగును నింపే కార్యక్రమం అని కొనియాడారు. చిన్నారి హర్షవర్ధన్ కు వైద్య చికిత్స నిమిత్తం పదివేల రూపాయలు మానవత స్వచ్ఛంద సంస్థ సభ్యులు శ్రీరామ్ అందజేయడం జరిగింది.



## నూతన వస్త్ర బహుకరణ వేడుకలలో కుమార్ రాజా

**పామర్రు మేజర్ న్యూస్ :** పామర్రు మండల పరిధిలోని కురుమద్దాలి గ్రామంలో ఆదివారం జరిగిన వై.వి.వి.ఏ ప్రసాద్ కుమార్తె యలమర్తి దక్షిత నూతన వస్త్ర బహూకరణ వేడుకలలో స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. కురుమద్దాలి లోని కొసరాజు పూర్ణచంద్రరావు కళ్యాణ మండపంలో జరిగిన వేడుకలలో ఆయన పాల్గొని దక్షితను ఆశీర్వదించారు. అలాగే ప్రసాద్ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో పామర్రు డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ కొసరాజు వెంకటేశ్వరరావు, పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్ అందించిన ఎమ్మెల్యే



**పమిడిముక్కల మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని లంకపల్లి గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేయించుకున్న దోనేపూడి వెంకటేశ్వర రావుకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన 1,85,000 రూపాయల చెక్కును పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా ఆదివారం అందజేశారు. ఆదివారం ఆయన లంకపల్లిలోని వెంకటేశ్వరరావు ఇంటికి వెళ్లి స్వయంగా ఆయన చేతుల మీదుగా లబ్ధిదారునకు ఈ చెక్కును అందించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కుమార్ రాజా తో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు ఘంటా సురేష్ కుమార్, కందిమళ్ళ సుబ్రహ్మణ్యేశ్వరరావు, కృష్ణాపురం డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ నాదెళ్ళ సుబ్రహ్మణ్యం తదితరులతో పాటు పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామాల్లో ఉచిత వైద్యశిబిరం నిర్వహించటం అభినందనీయం



**ఘంటసాల మేజర్ న్యూస్ :** గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్యశిబిరాలు నిర్వహించటం అభినందనీయమని నీటి సంఘం అధ్యక్షులు ఆవుల ధర్మ వెంకట నరసయ్య పేర్కొన్నారు. ఘంటసాల మండల పరిధిలోని మల్లాయిచిట్టూరు గ్రామంలో ఆదివారం రాపా ప్రథమ చికిత్స కేంద్రం వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని పర్యవేక్షించిన వెంకట నరసయ్య మాట్లాడుతూ కరోనా వచ్చిన తర్వాత ప్రజలు వ్యాధులు బారిన పడుతున్నారని తెలిపారు. ఆరోగ్య సంరక్షణకు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో రాపా ప్రథమ చికిత్స కేంద్రం వారు ఉచిత వైద్యశిబిరం గ్రామంలో నిర్వహించటం ఆనందంగా ఉందన్నారు. మచిలీపట్నంకు చెందిన డా.సురమ్ వెంకట గణేష్ ఆధ్వర్యంలో 95 మంది రోగులకు ఉచిత వైద్యసేవలు అందించారు. ఘంటసాల గ్రామానికి చెందిన పర్ణశాల ప్రార్థనా మందిరం వారి ఆధ్వర్యంలో రూ.20 వేల విలువ గల మందులను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రథమ చికిత్స కేంద్రం నిర్వాహకులు కిరణ్ సుకన్య, ఫాస్టర్ పి.ఎన్.రాజు, రాము, వెంకటరత్నం, అహ్మద్, పారు. ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ గ్రేట్ అమరావతి షాపింగ్ ఫెస్టివల్ -2025



**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఈనెల 13వ తేదీ నుంచి 19వ తేదీ వరకు విజయవాడలో సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ గ్రేట్ అమరావతి షాపింగ్ ఫెస్టివల్ – 2025 జరగనున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ ఆదివారం కలెక్టర్ కార్యాలయంలో వివిధ మోటారు వాహనాల షోరూముల యజమానులు, ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. షాపింగ్ ఫెస్టివల్ కు సంబంధించిన వివరాలను తెలియజేశారు. జీఎస్టీ సంస్కరణల ఫలాలు ఇటు వినియోగదారులకు అటు వ్యాపార, వాణిజ్య సంస్థలకు అందేలా ప్రత్యేక ప్రచారంతో అవగాహన కార్యక్రమాలతో పాటు వివిధ వినూత్న కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. గ్రేట్ అమరావతి షాపింగ్ ఫెస్టివల్ లో స్టాళ్లు ఏర్పాటు చేసుకోవచ్చని తెలిపారు. మోటార్ వాహనాలకు సంబంధించి తగ్గిన జీఎస్టీ వివరాలను స్టాళ్లలో ప్రదర్శించడంతోపాటు బ్రాండ్ ప్రమోటింగ్ చేసుకోవచ్చన్నారు. సమావేశంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ అలీ, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రియదర్శిని తదితరులు పాల్గొన్నారు. కలెక్టర్ లక్ష్మీశ.. కార్లు, బైకులు, ఆటోలు తదితర వాహనాల షోరూంల యజమానులు, ప్రతినిధులతో కలిసి గ్రేట్ అమరావతి షాపింగ్ ఫెస్టివల్ కు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. సమష్టి భాగస్వామ్యంతో ఫెస్ట్ ను విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు.





## కాసాని గూడెంలో శక్తి పటాలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భారీ అన్నసమారాధన

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నం కాసాని గూడెంలో దసరా నవరాత్రుల సందర్భంగా భారీగా అన్న సమారాధన నిర్వహించిన శక్తి పటాలు ఆలయ కమిటీ సభ్యులు మరీదు తార, రాజులపాటి రాంబాబు, కార్తీకు, వంకా వినోద్, మరీదు శీను తదితరులు ఈ కార్యక్రమం ఎంతో భక్తి శ్రద్ధలతో తొమ్మిది రోజులు నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ శక్తి పటాలు ఆలయ కమిటీ సభ్యులు ధన్యవాదములు తెలిపారు.

## ఆర్థిక సహాయం అందజేత



**ఏ కొండూరు, మేజర్ న్యూస్ :** మండలంలోని కృష్ణారావు పాలెం గ్రామానికి చెందిన చీమలపాడు పీఏసీఎస్ సంఘ సభ్యురాలు అయిన కోటా భారతి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. మృతురాలి కుటుంబానికి మట్టి ఖర్చుల నిమిత్తం కంభంపాడు కేడిసిసి బ్యాంకు, చీమలపాడు పిఎసిఎస్ సహకారంతో మృతురాలి కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో చీమలపాడు పీ ఎస్ సి ఎస్ అధ్యక్షులు బెజవాడ శంకరరావు, తుళ్లూరు గోపాలరావు, జరబల బాలు నాయక్, మండల పార్టీ అధ్యక్షులు భరోతూ పిక్లనాయక్, మండలపార్టీ కార్యదర్శి ప్రసాద్ రెడ్డి, టిడిపి నాయకులు షేక్ ఖాదర్ బాబా, పిన్నమనేని శ్రీనివాసరావు, బానోతు భీమా, కంభంపాడు కేడీసీసీ బ్యాంక్ చీఫ్ మేనేజర్ ఎం.చంద్రశేఖర్ ఆజాద్, సూపర్వైజర్ ఎం ఏసోబు, సీఈవో ఎలుగు కుటుంబరావు, సంఘ సిబ్బంది, పలువురు పాల్గొన్నారు.

## మునిగిపోతున్న యువకులను కాపాడిన మెరైన్ సిబ్బంది



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** బందరు రూరల్ మండలం మంగినపూడి బీచ్ ఆదివారం కావడంతో వివిధ జిల్లాల నుండి వచ్చిన యాత్రికులతో కోలాహలంగా రద్దీగా కిటికీటలాడుతోంది. యాత్రికుల సంఖ్య పెరగడంతో సిబ్బంది జాగ్రత్తలు చెబుతూ పలు సూచనలు ప్రజలకు అందిస్తున్నారు. సముద్ర తీరా ప్రాంతంలో అలల తాకిడికి వచ్చిన యాత్రికులలో కృష్ణాజిల్లా కపిలేశ్వరపురం గ్రామానికి చెందిన నలుగురు ముస్లిం యువకులు కొట్టుకుపోయారు. ఘటనను గమనించిన సబ్ ఇన్స్పెక్టర్ బోస్, మెరైన్ సిబ్బంది సాయంతో అబ్దుల్ అసిఫ్, ఎండి అన్వర్, ఎస్.కె అర్షాద్, ఎస్.కె సికిందర్ షరీఫ్ అనే యువకులను ప్రాణాలకు తెగించి కాపాడారు. మెరైన్ పోలీసులు సకాలంలో స్పందించి తమ ప్రాణాలను కాపాడారని యువకులు తెలిపారు. యువకులను కాపాడడంలో మెరైన్ పోలీస్ సిబ్బంది చూపించిన సహాయాన్ని యాత్రికులు మెచ్చుకున్నారు.

## వాసవీక్లబ్ ఆధ్వర్యంలో నేత్రపరీక్షా శిబిరం



**చల్లపల్లి,మేజర్ న్యూస్ :** చల్లపల్లి వాసవీక్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత 177వ నేత్ర పరీక్షా శిబిరం నిర్వహించారు. శిబిరంలో 80 మందిని డాక్టర్ బి.మోహనరావు పరీక్షించి 28 మందిని ఐఓఎల్ ఆపరేషన్లకు ఎంపికచేశారు. వీరికి విజయవాడ అమరావతి ఆసుపత్రిలో ఉచితంగా కంటిపరీక్షలు చేయించటం జరుగుతుందని క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు మాజేటి అమరవాణి, గోళ్ల వెంకటరత్నంలు తెలిపారు. చల్లపల్లి ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ వరదా హరిగోపాల్ ఆర్థికసహకారంతో శిబిరం జరిగింది. క్లబ్ ఆధ్వర్యంలో ఇప్పటివరకూ 7500 మందికి ఉచితంగా కంటిఆపరేషన్లు చే యించినట్లు హరిగోపాల్ తెలిపారు. క్లబ్ ఆధ్వర్యంలో నేత్రదానం పట్ల ప్రజల్లో అవగాహన పెంపొందిస్తూ 320 మంది నుంచీ కార్నియాల సేకరణతో 640మందికి చూపులేని వారికి చూపును ప్రసాదించటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వాసవీక్లబ్ నేతలు కొల్లిపర నరేంద్ర, వరదా రాజశేఖర్, ఉరిమి రమేష్, మలిశెట్టి చెంచురాములు, సువర్చల, జ్యోతి, కుసుమ పాల్గొని సేవలందించారు.



## కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో మహా అన్నసంతర్పణ

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** స్థానిక ఆజాద్ రోడ్‌లో గల శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో ఆదివారం మహా అన్నసంతర్పణ నిర్వహించారు. దసరా మహోత్సవం అనంతరం ఈ కార్యక్రమం నిర్వహించారు. విశేష సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారి దర్శనం చేసుకుని, అన్న ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మామిడి మురలీకృష్ణ, మాజీ మున్సిపల్ చైర్మన్, కార్యదర్శి మోటమర్రి వెంకట బాబా ప్రసాద్, ఉపాధ్యక్షులు సామా వెంకటలక్ష్మి కాంతారావు, కోశాధికారి శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శి బైసాని హయగ్రీవ రావు, మాజేటి చక్రవర్తి, ఉడత్తు కిషోర్ తదితరులు దగ్గరుండి అన్న సంతర్పణ సందర్భంగా భక్తులకు అన్నప్రసాదాల ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించారు.

## హ్యూమన్రైట్స్, సోషల్ జస్టిస్ వైస్ ప్రెసిడెంట్గా ఉదయ్



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** నేషనల్ హ్యూమన్ రైట్స్, సోషల్ జస్టిస్ కమీషన్ ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్గా చల్లపల్లి మండలం మంగళాపురం గ్రామానికి చెందిన యువ పారిశ్రామికవేత్త రావెళ్ల ఉదయకుమార్ నియమితులయ్యారు. నేషనల్ ప్రెసిడెంట్ డా.మహతబ్రాయ్ ఆదేశాలతో ఆన్ఇండియా ఇన్చార్జి సర్వేందర్, ఆంధ్రప్రదేశ్ ఛైర్మన్ చిట్టిబాబు, తెలంగాణ ఛైర్మన్ (ఎడ్యుకేషన్) ప్రొఫెసర్ డా. తోడేటి శ్రీకాంత్లు ఉదయ్కుమార్కు నియామక ఉత్తర్వులు అందచేశారు. ఆంధ్రప్రదేశ్లో మానవ హక్కుల పరిరక్షణ కోసం కృషిచేస్తానని ఉదయ్కుమార్ తెలిపారు.

## వంపుగడవల చౌదరిని కలిసి అభినందలు తెలిపిన ఎస్ సి నాయకులు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నం కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు వైస్ చైర్మన్ ఎంపిక కాబడిన వంపుగడవల చౌదరిని కలిసి అభినందలు తెలియచేసిన మచిలీపట్నం ఎస్ సి నాయకులు వారిని దుశాలువాతో సత్కరించిరి. సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దగాని సుబ్బారావు ఉపాధ్యాయ నాయకులు వెన్నా యేసురత్నం, మాస్టర్ అరిగేల సురేష్ కుమార్,జిల్లా ఎయిడెడ్ ఉపాధ్యాయ నాయకులు మాజీ కోఆపరేటివ్ బ్యాంకు అధ్యక్షులు గంద్రపు శీనయ్య మాస్టర్, దైవజనులు సంగీత రావు తదితరులు పాల్గొన్నారు. సుబ్బారావు మాట్లాడుతూ రాజకీయంలో నమ్మకత్వం విశ్వసనీయత ముఖ్యం అది మెండుగా కలిగిన చౌదరికి పదవి రావటం సంతోష దాయకం అన్నారు.



# రౌడీషీటర్‌లకు, సస్పెక్ట్‌లకు కౌన్సిలింగ్





**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమీష నరేట్ పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఆదేశాల మేరకు పోలీసు కమిషనరేట్ పరిధిలోని అన్నీ పోలీసు స్టేషన్ల, టాస్క్ ఫోర్స్ కార్యాలయం లలో అయా పోలీసు అధికారులు వారి వారి సిబ్బందితో కలిసి ఆయా పోలీసు స్టేష న్ పరిధిలోని రౌడీషీటర్‌లకు, లా & ఆర్డర్, క్రైమ్ సస్పెక్ట్‌లకు, చెడు నడత కలిగిన వ్యక్తులకు ఆదివారం వివిధ సమయాలలో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎలాంటి నేరాల కు పాల్పడకుండా నేర ప్రవృత్తిని మాని మంచి నడవడికతో, సత్రృవ ర్తనతో మెలగాలని, ఎటువంటి అసాంఘిక కార్యక్రామాలలో పాల్గోవడం చేయరాదని, ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అంతేకాకుండా గంజాయి, ఇతర మత్తు పదార్ధాల వినియోగం, అక్రమ రవాణా చేయకుండా సత్ ప్రవర్తన మార్గంలో నడవాలని, ప్రతి ఒక్కరు చెడు వ్యసనాలను దూరం చేసుకుని మంచి ప్రవర్త నతో మెలగాలని సూచించారు. ప్రతి ఒక్కరిపై పోలీస్ వారి నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఎవ్వరైనా ఎక్కడైనా గొడవలు, ఇతర నేరాలలో పాల్గొంటే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.



## ఘనంగా సున్నంపాడులో శ్రీ సత్య సాయి బాబా వారి పల్లకి సేవ.

**జి.కొండూరు మేజర్ న్యూస్ :** సున్నంపాడు గ్రామంలో ఆదివారం పుట్టపర్తి శ్రీ సత్య సాయి బాబా వారి శతజయంతి వేడుకలను పురస్కరించుకొని ఘనంగా పల్లకి సేవ ను భక్తులు పెద్ద ఎత్తున నిర్వహించారు. విజయవాడ పట్టణంలోని శ్రీసత్యసాయి సేవా సమితి సీతారామ పురం వారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలను నిర్వహించారు. శ్రీ సత్య సాయిబాబా మందిరమైన పుట్టపర్తి నుండి నిర్వాహకులు పాదుకులను తీసుకొచ్చి సున్నంపాడు గ్రామ పురవీధులలో ఊరేగించారు. ఈ సందర్భంగా గ్రామంలోని నీరు,వారు పోసి హారతులు ఇచ్చి భక్తులు సాంప్రదాయ బద్దంగా స్వామివారి పల్లకి సేవకు ఘనంగా స్వాగతం పలికారు. భక్తులు స్వామి వారి పాదుకలను తమ తమ ఇళ్లలోకి తీసుకువెళ్ళి హారతులిచ్చారు.స్థానిక గ్రామంలోని స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పదాది కారులు, గ్రామ పెద్దలు ఎర్రబోలు నాగేశ్వరరావు సేవాదళ్ సభ్యులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు

## ఒకేరోజు పలు శుభకార్యాలలో లంక లితీష్



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మైలవరం లో ఆదివారం జరిగిన పలు శుభకార్యాలలో తెలుగు యువత అధ్యక్షులు లంక లితీష్ పాల్గొన్నారుఒకేరోజు జరిగిన పలు శుభకార్యాలలో పాల్గొన్న లంక లితీష్ ఆహ్వానితులకు శుభాకాంక్షలు తెలియజేశారుఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ సెక్రెటరీ దూరు బాలకృష్ణ, టౌన్ తెలుగుదేశం పార్టీ సెక్రటరీ వేముల అంకరాజు, తెలుగు యువత పాల్గొన్నారు.

# అనుమతి లేకుండా బాణసంచా నిల్వ చేస్తే కఠిన చర్యలు

## ఇబ్రహీంపట్నం సీఐ చంద్రశేఖర్ - ఆటో ద్వారా విస్తృత ప్రచారం



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో అనుమతి లేకుండా బాణసంచా నిల్వ చేసిన,విక్రయించిన కఠిన చర్యలు తప్పవని ఇబ్రహీంపట్నం సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ హెచ్చరించారు. రాబోవు దీపావళి సందర్భంగా ఏర్పాటుచేసే షాపులకు అన్ని విభాగాల అనుమతులతో లైసెన్సీసుకొని మాత్రమే ఏర్పాటు చేయాలని సూచించారు. అనుమతి లేకుండా మందుగుండు సామాగ్రిని కలిగి ఉండడం గానీ, అమ్మడం చేయడం నేరంగా పరిగణిస్తామన్నారు. పై నిబంధనలను ఎవరైనా అతిక్రమించిన ఎడల వారిపై చటపరమైన చర్యలు తీసుకొనబడతాయని తెలిపారు. ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఆటో ద్వారా విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు.

# 25న పెద్ద శేష వాహనంపై మలయప్ప స్వామి దర్శనం

**విజయవాడ, మేజర్ న్యూస్ :** తిరుమలలో అక్టోబర్ 25వ తేదీన నాగుల చవితి పర్వదినం సందర్భంగా పెద్దశేష వాహనంపై రాత్రి 7 నుండి 9 గంటలవరకు శ్రీ మలయప్పస్వామివారు ఉభయ దేవేరులతో కలిసి దర్శనమివ్వనున్నారు. సర్పరాజైన ఆదిశేషువు జగన్నాథునికి నివాస భూమిగా, తల్పంగా, సింహాసనంగా స్వామివారికి విశేష సేవలందించినట్లు పురాణాలు చెబుతున్నాయి. శ్రీ వేంకటేశ్వరస్వామి సహస్రనామాలతో శేషసాయి, శేషస్తుత్యం, శేషాద్రి నిలయం అంటూ నిత్య పూజలు అందుకుంటున్నారు. అటు రామావతారంలో లక్ష్మణుడిగా, కృష్ణావతారంలో బలరామునిగా స్వామివారికి అత్యంత సన్నిహితునిగా వ్యవహరించే ఆదిశేషువు శ్రీ వైకుంఠంలోని నిత్యసూరులలో ఆద్యుడు. ఈ విధంగా స్వామివారు, దాసభక్తికి మారురూపంగా నిలిచే తన ప్రియ భక్తుడైన శ్రీ ఆదిశేషుడిపై ఉభయదేవేరులతో కూడి తిరువీధులలో విహరిస్తూ భక్తులకు అభయమివ్వడమే కాకుండా శరణాగతి ప్రపత్తిని కూడా సాక్షాత్కరింపచేస్తాడు. అందుకే బ్రహ్మోత్సవ వాహన సేవలలో కూడా తొలి ప్రాధాన్యత ఆదిశేషునికే ఆ భగవంతుడు ప్రసాదించాడు.



# సీజేపై జరిగిన దాడికి నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయండి

## గౌరవరం, బండిపాలెం గ్రామాల్లోని ఎమ్మార్పీఎస్ అత్యవసర సమావేశాలు



**జగ్గయ్యపేట, మేజర్ న్యూస్ :** మహాజననేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జగ్గ య్యపేట మండలం లోని గౌరవరం, బండిపాలెం గ్రామాలల్లోని గ్రామ ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో జగ్గయ్యపేట నియోజకవర్గం ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి ఇంచార్జీలు అత్యవసర సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశం లో ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి జగ్గయ్యపేట నియోజకవర్గం ఇంచార్జీలు మాతంగి దావీదు మాదిగ,చింతిరాల గోపి మాదిగ పాల్గొని మాట్లాడుతూ ఈ నెల 6వ తేదీన భారత దేశ అత్యున్నత న్యాయస్థానం అయినటువంటి సుప్రీం కోర్టులో రాకేష్ కిషోర్ అనే న్యాయవాది తన కాలికి ఉన్న బూటును తీసి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయ మూర్తి అయిన జస్టిస్ బి.ఆర్.గవాయ్‌పై దాడిని చేయడాన్నీ నిరసిస్తూ మహాజననేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఈ నెలలో పలు నిరసన కార్యక్రమాలకు పిలుపునివ్వడంతో అందులో భాగంగా 13వ తేదీన విజయవాడలో భారీ నిరసన ర్యాలీ జిల్లా కలెక్టర్‌కి వినతిపత్రం అందచేయడం, 17వ తేదీన జగ్గయ్యపేట నియోజకవర్గం లోని అన్ని మండలాల్లో నిరసన ర్యాలీ మండల తహసిల్దార్‌కి వినతిపత్రం అందజేయడం, 23వ తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని లో ఛలో అమరావతి భారీ నిరసన ర్యాలీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది కావున ఈ నిరసన కార్యక్రమాలు అన్నిటిలో అత్యధిక సంఖ్యలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘ నాయకులు, కార్యకర్తలు, ప్రజాస్వామ్యవాదులు గ్రామ ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాలన్నిటిని జయప్రదం చేయాలని పిలుపు నివ్వడం జరిగింది.



# కల్తీ మద్యం కట్టడికి "ఏపీ ఎక్సైజ్ సురక్ష" యాప్



## నకిలీ మద్యంపై లోతైన దర్యాప్తునకు ఐదుగురితో సిట్

## ఇప్పటికే షాకింగ్ వాస్తవాలు... విచారణలో మరిన్ని బయటపడతాయి

## ఆఫ్రికాలో అలవాటు పడ్డారు.. ఆంధ్రాలో అమలు చేస్తున్నారు

## నేరాలు చేయడం... నెపాన్ని ప్రభుత్వంపై నెట్టేయడం అలవాటైంది

## కల్తీ మద్యంతో ప్రాణాలు తీసినవారికి సీట్లు ఇచ్చి గెలిపించారు... మేం సస్పెండ్ చేశాం

## ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

**విజయవాడ, అక్టోబర్ 12, మేజర్ న్యూస్ :** నకిలీ మద్యానికి చెక్ పెట్టేందుకు "ఏపీ ఎక్సైజ్ సురక్ష" యాప్ తెచ్చామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. గత పాలకులు ఎక్సైజ్ శాఖను సర్వనాశనం చేశారని... ఇప్పుడు దాన్ని గాడిలో పెట్టినా... వారసత్వంగా వచ్చిన సమస్యలను కూడా అధిగమించేందుకు టెక్నాలజీ వినియోగంతో యాప్ రూపొందించినట్టు సీఎం వెల్లడించారు. అలాగే కల్తీ మద్యంపై దర్యాప్తునకు ఐదుగురు అధికారులతో సిట్ ఏర్పాటు చేసినట్టు ముఖ్యమంత్రి ప్రకటించారు. ఆదివారం క్యాంప్ కార్యాలయంలో "ఏపీ ఎక్సైజ్ సురక్ష" యాప్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో యాప్ పనితీరును వివరించడంతోపాటు కల్తీ మద్యం కట్టడికి తీసుకుంటున్న చర్యలు.. మద్యం విషయంలో కొందరు చేస్తున్న కుట్రలను ముఖ్యమంత్రి వివరించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ..."కూటమి ప్రభుత్వానికి వారసత్వంగా వచ్చిన సమస్యల్లో నకిలీ మద్యం ఒకటి. గత ప్రభుత్వం నకిలీ మద్యాన్ని ఏరులై పారించింది.. వ్యవస్థీకృతం చేసింది. వాణిజ్య పంటలా గత పాలకులు గంజాయిని పండించారు... గంజాయి సరఫరా చేశారు. గత ప్రభుత్వంలోని పెద్దలు... తమ మనుషులకు చెందిన కంపెనీల బ్రాండ్లనే అమ్మారు. బలవంతంగా డిస్టలరీలు హ్యాండోవర్ చేసుకున్నారు.. ఓ నేర సామ్రాజ్యాన్ని సృష్టించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఎక్సైజ్ వ్యవస్థను గాడిలో పెట్టాం.. బెస్ట్ పాలసీ తెచ్చాం. గత ప్రభుత్వంలో జరిగిన మద్యం దోపిడీపై సిట్ వేశాం... విచారణ జరగుతోంది. గతంలో పొరుగు రాష్ట్రాల నుంచి మద్యం మన రాష్ట్రానికి వచ్చేది. గత పాలనలో నాణ్యమైన మద్యం లేకపోవడం... ధరలు విపరీతంగా ఉండడంతో పొరుగు రాష్ట్రాల నుంచి మద్యం దిగుమతి అయ్యేది. ఇప్పుడు అలాంటివన్నీ కంట్రోల్లో పెట్టాం. అయినా మద్యం విషయంలో ఇంకా కొందరు కుట్ర పూరితంగా వ్యవహరిస్తున్నారు. నేరాలు చేయడం... ఎదుటి వారిపై ఆ నేరాల్ని మోపి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు." అని సీఎం అన్నారు.

**షాకింగ్ వాస్తవాలు తెలుస్తున్నాయి...**

"ములకలచెరువు నకిలీ మద్యం కేసులో ఇప్పటివరకు 23 మంది నిందితులను గుర్తించాం. వీరిలో 16 మందిని అరెస్ట్ చేశారు. ఇబ్రహీంపట్నం కేసులో 12 మంది నిందితులను గుర్తించగా ఏడుగురిని అరెస్టు చేశారు. 4 పీటీ వారెంట్‌లు నమోదు చేశారు. ఈ కేసు మూలాల్లోకి పోతే షాకింగ్ వాస్తవాలు బయటకు వస్తున్నాయి. అరెస్టులతో మరిన్ని నిజాలు బయటకు వస్తాయి. తీగ లాగితే డొంక కదులుతోంది. దీనిపై మరింత విచారణ కోసం ఐదుగురు సభ్యులతో సిట్ వేస్తున్నాం. ములకలచెరువు ఘటన బయట పెట్టిందే మేము. అరెస్టులు చేసింది మేము.. వాస్తవాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వెల్లడిస్తుంది కూడా మేము. సిట్ విచారణలో అన్ని నిజాలు బయటకు వస్తాయి... ఎవరూ తప్పించుకోలేరు. ఆఫ్రికాలో నకిలీ మద్యం తయారు చేయడానికి అలవాటు పడ్డారు... ఇక్కడ అమలు చేయాలని చూస్తున్నారు. ఈ కల్తీ మద్యం వెనుక ఎవ్వరున్నా చర్యలు తీసుకుంటాం...రాజీపడే ప్రసక్తే లేదు. మా పార్టీ వాళ్లపై ఆరోపణలు ఉన్నా.. సస్పెండ్ చేశాం. కుట్రల్లో భాగంగా శవ రాజకీయాలు చేస్తున్నారు. తండ్రి చనిపోతే శవ రాజకీయం చేశారు. గత ప్రభుత్వంలో కల్తీ మద్యం తాగి జంగారెడ్డిగూడెంలో 27 మంది చనిపోతే ఎంక్వైరీ వేయలేదు.. పోస్ట్ మార్టం కూడా సరిగా నిర్వహించలేదు. ఇలాంటి వాళ్లు ఇప్పుడు శవ రాజకీయాలు చేసి రాష్ట్రంలో అలజడి సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారు. వాళ్లే కుట్రలు పన్నుతున్నారు... సీబీఐ ఎంక్వైరీ కావాలని అడుగుతున్నారు. ఇప్పటికే చాలా సీబీఐ కేసులున్నాయి... కాలక్షేపం చేయొచ్చని సీబీఐ విచారణ కావాలని పట్టుబడుతున్నారు. గత ప్రభుత్వంలో నాసిరకం మద్యం వల్ల చాలా మంది ఆరోగ్యాలు దెబ్బతిన్నాయి. ఏలూరులో ఒకరు చనిపోయారని చెబితే నేను అలెర్ట్ అయ్యాను.. పరీక్షలు చేయించాను. అనారోగ్య కారణాల వల్ల చనిపోయిన వాళ్లని కూడా కల్తీ మద్యంతో చనిపోయారని కుట్రలు పన్నుతున్నారు." అని ముఖ్యమంత్రి అన్నారు.

**తప్పు చేసిన వాళ్లను వదిలిపెట్టం...**

'కూటమి ప్రభుత్వం ప్రజల కోసం పని చేస్తుంది. ఎక్కడా, ఎవ్వరితోనూ మేం లాలూచీ పడం.. తప్పు చేస్తే తన మన బేధం చూడం. వ్యాపారం చేసుకోవాలంటే చేయొచ్చు... కానీ ఒళ్లు దగ్గర పెట్టుకుని పద్ధతిగా వ్యాపారాలు చేసుకోవాలి. తప్పుడు ప్రచారాలు చేసిన వారి ఆటలు ఇక సాగనివ్వం. వాస్తవాలుంటే చర్యలు తీసుకుంటాం... కావాలని దుష్ప్రచారం చేస్తే వదిలి పెట్టం. ఎక్సైజ్ శాఖ సిబ్బంది కూడా సరిగా పని చేయాలి. ప్రతి చోటా చెక్స్ అండ్ బ్యాలెన్సెస్ ఉంటాయి. మద్యం ఉత్పత్తిదారుల మొదలుకుని మద్యం విక్రయాలు చేసేవారంతా పద్ధతిగా పని చేయాలి.

ఎక్సైజ్ అధికారులు కానీ.. సిబ్బంది కానీ నిర్లక్ష్యంతో ఉంటే చర్యలు తప్పవు. తప్పు చేసిన వాళ్లు ఆఫీసర్లు కావచ్చు... రాజకీయ నేతలు కావచ్చు కచ్చితంగా చర్యలు ఉంటాయి. ఈ ప్రభుత్వంలో కూడా ఇలాంటివి జరిగాయని ప్రజలను నమ్మించడానికే ఈ కుట్రలు. నేరాలు వాళ్లే చేస్తారు... వాటిని ప్రభుత్వంపై మోపుతున్నారు... ఆ తర్వాత అలజడి సృష్టిస్తున్నారు. ఇదేమన్నా కొత్తా... వివేకా హత్య విషయంలో ఏమైంది..? అలజడి సృష్టించాలని ప్రయత్నిస్తే ఎవ్వర్నీ ఊపేక్షించం. గతంలో ఓ బార్ లో నకిలీ మద్యంతో మనుషులు ప్రాణాలు తీసిన వారికి ఎమ్మెల్యే టిక్కెట్ ఇచ్చి గెలిపించారు.. కానీ మేం ఆరోపణలు రాగానే పార్టీ నుంచి సస్పెండ్ చేశాం. కరడు గట్టిన నేరస్తులు నేరాలు-ఘోరాలు చేసినా ధైర్యంగా అబద్దాలు చెప్పగలరు. వీక్ స్పాట్స్, వీక్ పర్సన్స్ ను ఎంచుకుని కుట్రలు పన్నుతున్నారు... అందుకే జాగ్రత్తగా ఉండాలని చెబుతున్నా. గతంలో ఎవ్వరైనా ప్రభుత్వాన్ని ప్రశ్నించారా..? నాటి పాలకులు ప్రశ్నించే అవకాశమిచ్చారా..? కానీ మేం ప్రశ్నలను ఆహ్వానిస్తాం... ఏమైనా లోటుపాట్లు ఉంటే సరిదిద్దుకుంటాం." అని ముఖ్యమంత్రి చెప్పారు.

**సిట్ దర్యాప్తుతో మరిన్ని వాస్తవాలు**

"నకిలీ మద్యం కట్టడికి టెక్నాలజీ వినియోగించుకుంటున్నాం... అందుకే యాప్ తెచ్చాం. బార్ కోడ్ స్కాన్ చేస్తే ఆ మద్యం బాటిల్‌కు సంబంధించిన అన్ని వివరాలు వస్తాయి. రిటైల్ షాపుల్లో కూడా స్కాన్ చేసిన తర్వాతే మద్యం అమ్మాలనే విధానాన్ని తెస్తున్నాం. వినియోగదారులు కూడా మద్యం బాటిళ్ల వివరాలను యాప్ ద్వారా చెక్ చేసుకోవచ్చు. మద్యం తయారీ తేదీ, టైమ్, బ్యాచ్ నెంబరు ఇలా అన్ని వివరాలు ఉంటాయి. ట్రెసబులిటీ, సర్టిఫికేషన్ కూడా ఉంటుంది. ఓ షాపునకు సరఫరా చేసిన మద్యం... వేరే షాపులో అమ్మడానికి కూడా వీల్లేదు. బెల్ట్ షాపులనేవి లేకుండా ఉండేందుకు ఈ యాప్ ఉపయోగపడుతుంది. ఈ యాప్ రేపట్నుంచే వినియోగదారులకు అందుబాటులోకి వస్తుంది. నకిలీ మద్యం కేసుపై దర్యాప్తు వేగవంతం చేసేందుకు, మరింత లోతుగా విచారణ జరిపేందుకు సిట్‌తో దర్యాప్తు చేయిస్తున్నాం. ఏలూరు రేంజ్ ఐజీ జీవీజీ అశోక్ కుమార్, ప్రొహిబిషన్-ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ, ఐపీఎస్ అధికారులు కె చక్రవర్తి, టి శ్రీనివాసరావు, మల్లికా గార్గ్ సిట్ దర్యాప్తు బృందంలో ఉంటారు. సిట్ దర్యాప్తుతో వాస్తవాలు వెలుగులోకి వస్తాయి."అని ముఖ్యమంత్రి అన్నారు.

**విశాఖ పెట్టుబడుల సదస్సుకు ప్రధానిని ఆహ్వానిస్తాం**

"14వ తేదీన చారిత్రక ఒప్పందం కుదుర్చుకోబోతున్నాం...నా రాజకీయ జీవితంలో ఇది అపూర్వ ఘట్టం. గూగుల్‌తో ఒప్పందం కుదుర్చుకుంటున్నాం. రాష్ట్రం విధ్వంసానికి గురైంది... ఇప్పుడు బ్రాండ్ ను తిరిగి పునర్ నిర్మించాం. గూగుల్ సంస్థ పెద్ద ఎత్తున పెట్టుబడులు తీసుకురాబోతోంది. దేశంలో అతి పెద్ద డేటా హబ్‌గా విశాఖ మారబోతోంది. ఓవైపు డేటా సెంటర్... మరోవైపు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా కరిక్యులమ్ రూపొందిస్తున్నాం. ఎప్పుడైనా ఈ స్థాయిలో పెట్టబడులు వస్తాయని ఊహించామా..? పరిశ్రమలకు కొందరు అడ్డుపడుతున్నారు... ఇది మంచిది కాదు. పెట్టుబడులు రాకుండా చేయడం... బెదిరించడం అనేది కొందరికి ఫ్యాషన్‌గా మారింది. నవంబరులో జరిగే పెట్టుబడుల సదస్సుకు ప్రధాని మోదీని ఆహ్వానిస్తాం." అని ముఖ్యమంత్రి వెల్లడించారు.

# ఐసిసి, బిసిసిఐ ప్రతినిధులను ఏసీఏ తరుఫున సత్కారం





**విజయవాడ, అక్టోబర్ 12, మేజర్ న్యూస్ :** మహిళా వరల్డ్ కప్ క్రికెట్ మ్యాచుల్లో భాగంగా ఐసిసి, బిసిసిఐ ప్రతినిధులతో సహా ఆస్ట్రేలియా క్రికెట్ సిఈవో, చైర్మన్ లను ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ తరుపున ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేష్, ఏసీఏ అధ్యక్షుడు కేశినేని శివనాథ్, సెక్రటరీ సానా సతీష్ బాబు ఘనంగా సత్కరించారు. ఆదివారం వైజాగ్ ఏసీఏ-వీడీసీఏ స్టేడియంలో జరిగిన ఇండియా వర్సెస్ ఆస్ట్రేలియా క్రికెట్ మ్యాచ్ ను తిలకించేందుకు ముఖ్యఅతిథులుగా విచ్చేసిన ఐసీసీ చైర్మన్ జైషాను విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఏసీఏ తరుపున జ్ఞాపికను బహుకరించి శాలువాతో సన్మానించారు. అనంతరం ఐసిసి సీ.ఈ.వో సంజోగ్ గుప్తా కు మంత్రి నారా లోకేష్, ఏసీఏ ప్రెసిడెంట్ కేశినేని శివనాథ్, సెక్రటరీ సానా సతీష్ బాబు ఏసీఏ తరుపున జ్ఞాపికను అందజేశారు. అలాగే బిసిసిఐ ప్రెసిడెంట్ మిథున్ మన్హాస్ , బిసిసిఐ సెక్రటరీ దేవిజిత్ సైకియా, జాయింట్ సెక్రటరీ ప్రభ్ తేజ్ భాటియా, క్రికెట్ ఆస్ట్రేలియా చైర్మన్ మైక్ బైర్డ్, క్రికెట్ ఆస్ట్రేలియా సి.ఈ.వో తొటాడ్ గ్రీన్‌బర్గ్ లను సీఏ ప్రెసిడెంట్ కేశినేని శివనాథ్, సెక్రటరీ సానా సతీష్ బాబు ఏసీఏ తరుపున జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా ఐసిసి చైర్మన్ జైషా, బిసిసిఐ ప్రెసిడెంట్ మిథున్ మన్హాస్ విశాఖ స్టేడియంలోని వేదిక, ఏర్పాట్లు, ప్రేక్షకుల స్పందన అన్నీ అత్యంత ప్రోత్సాహకరంగా ఉన్నాయని ఏసీఏ ప్రెసిడెంట్ కేశినేని శివనాథ్, సెక్రటరీ సానా సతీష్ బాబులను ప్రశంసించారు. మహిళా క్రికెట్ ను ప్రోత్సహించేందుకు విచ్చేసిన ఐసీసీ చైర్మన్ జైషా, బిసిసిఐ ప్రెసిడెంట్ మిథున్ మన్హాస్, విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఏసీఏ తరుపున ఏసీఏ ప్రెసిడెంట్ కేశినేని శివనాథ్, సెక్రటరీ సానా సతీష్ బాబు కృతజ్ఞతలు తెలిపారు.



## మంత్రి లోకేష్,ఐసీసీ ఛైర్మన్ జైషాలకు ఘన స్వాగతం

**విజయవాడ, అక్టోబర్ 12, మేజర్ న్యూస్ :** మహిళా వరల్డ్ కప్ మ్యాచుల్లో భాగంగా ఆదివారం వైజాగ్ ఏసీఏ-వీడీసీఏ స్టేడియంలో జరిగిన ఇండియా వర్సెస్ ఆస్ట్రేలియా క్రికెట్ మ్యాచ్ సందర్భంగా గ్రౌండ్ లో మిథాలీ రాజ్ పేరు, రావి కల్పన పేరుతో ఏర్పాటు చేసిన గ్యాలరీ, గేట్ లను ఆవిష్కరించేందుకు విచ్చేసిన విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్, ఐసీసీ ఛైర్మన్ జైషాలకు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు, ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) పుష్పగుచ్ఛం అందించి ఘనస్వాగతం పలికారు. ఆవిష్కరణ కార్యక్రమం అనంతరం స్టేడియంలో చేపట్టిన అభివృద్ధి పనులు గురించి మంత్రి నారా లోకేష్, ఐసీసీ ఛైర్మన్ జైషా లకు ఎంపీ కేశినేని శివనాథ్ , సెక్రటరీ సానా సతీష్ బాబు వివరించారు. . అనంతరం స్టేడియంలో ఇండియా వర్సెస్ ఆస్ట్రేలియా మహిళల క్రికెట్ మ్యాచ్ ను వీక్షించారు. ఈ కార్యక్రమంలో దండమూడి శ్రీనివాస్ , ఉపాధ్యక్షుడు బండారు నరసింహారావు, సంయుక్త కార్యదర్శి బి విజయ్ కుమార్ , కౌన్సిలర్ దంతు గౌర్ విష్ణుతేజ్, ఇండియన్ క్రికెటర్స్ అసోసియేషన్ ప్రతినిధి వి. చాముండేశ్వర నాథ్ పాల్గొన్నారు.

# గోకులం షెడ్ల ద్వారా పాడి రైతులకు ప్రోత్సాహం



ఎమ్మెల్యే మండలి

తిప్పపాలెంలో గోకులం షెడ్డు నిర్మాణానికి భూమిపూజ

అవనిగడ్డ, మేజర్ న్యూస్ : కూటమి ప్రభుత్వం గోకులం షెడ్ల ద్వారా పాడి రైతులకు ప్రోత్సాహం అందిస్తున్నట్లు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. ఆదివారం పంచాయతీ శివారు తిప్పపాలెంలో పాడి రైతు కమ్మిలి శ్రీనివాసరావుకు రూ.రెండు లక్షలతో మంజూరైన మినీ గోకులం షెడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ - గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ తన శాఖ ద్వారా గ్రామీణ అభివృద్ధికి, పల్లె సీమల ప్రగతికి మొదటి ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా గ్రామాల్లో ఉండే వ్యవసాయదారులను పాడి పరిశ్రమలో బలోపేతం చేసేందుకు వారికి ఉపయోగపడే రీతిలో ఉపాధి హామీ పథకం నిధులతో అత్యధిక సబ్సిడీతో మినీ గోకులం షెడ్లు మంజూరు చేస్తున్నారని తెలిపారు. తద్వారా పాడి గేదెలు, గొర్రెలు, మేకల పెంపకాన్ని ప్రోత్సహించి వారి ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం ద్వారా సహకారం అందిస్తున్నారని తెలిపారు. పాడి పంట రెండు ఉంటేనే గ్రామాల ప్రగతికి బాటలు పడతాయన్నారు. కూటమి ప్రభుత్వం గ్రామీణ అభివృద్ధికి చేస్తున్న కృషిలో భాగంగా ఉపాధి హామీ పథకం నిధులతో విస్తృత స్థాయిలో గోకులం షెడ్ల నిర్మాణాలను ప్రోత్సహిస్తుందని తెలిపారు. నియోజకవర్గంలో మొత్తం 88 గోకులం షెడ్లు మంజూరైనట్లు తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్, పీఏసీఎస్ అధ్యక్షులు యలవర్తి రాజ నాగ మునేశ్వరరావు (చిన్నా), ఎంపీటీసీ సభ్యులు బొప్పన భాను, ఏపీఓ రవికుమార్, నాయకులు బొప్పన బాబూజీ, కమ్మిలి సాయి భార్గవ, కొత్తపేట జనసైనికులు, తిప్పపాలెం గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఆర్థికంగా వెనుకబడిన ఆదుకునేందుకు దాతలు ముందుకు రావాలి






పెదపారుపూడి మేజర్ న్యూస్ : గ్రామాల్లో ఆర్థికంగా వెనుకబడిన వారిని ఆదుకునేందుకు దాతలు ముందుకు రావాలని పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా విజ్ఞప్తి చేశారు. పెదపారుపూడి మండల పరిధిలోని వానపాముల గ్రామంలో ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన పి-4 పథకంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పి-4 పథకం ద్వారా పేదలను ఆదుకునేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కోరారు. ఆర్థికంగా వెనుకబడి ఉన్న కుటుంబాలను ఆదుకోవాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం పి-4 పథకాన్ని తీసుకువచ్చిందన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో పలువురు పేదలకు దుస్తులు, నిత్యవసర సరుకులు, మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చలసాని రమేష్ చౌదరి, తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వైసీపీ నాయకులు నాపై నిరాదార ఆరోపణలు చేస్తున్నారు

పెడన, మేజర్ న్యూస్ : పట్టణంలో ఉన్న మసీదుకి ఒక వ్యక్తి 1,50,వేలు ఇచ్చారని దానిని మసీదు అభివృద్ధి పనులకు వినియోగించుకోకుండా నేను వాడుకున్నానని మున్సిపల్ వైస్ చైర్మన్ మొహమ్మద్ కాజా ఆరోపించడం పట్ల ఎటువంటి ఆధారాలు లేవని అవన్నీ నిరాధార ఆరోపణలు అని మాజీ మున్సిపాలిటీ టిడిపి వైస్ చైర్మన్ హన్ను అన్నారు. ఈ మేరకు తోట మూలలో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయములో పాత్రికేయుల సమావేశం టిడిపి నాయకులు ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా హన్ను మాట్లాడుతూ మసీదుకు సంబంధించిన పొలం నేను కబ్జా చేసి పాస్ పుస్తకాలు తన పేరుపై రాయించుకున్నానని కాజా ఆరోపించటంలో ఎటువంటి నిజము లేదని మసీదు స్థలాలు నా పేరు పై పాస్ పుస్తకాలు ఎలా ఇస్తారు ఆ మాత్రం వైస్ చైర్మన్ పదములో ఉన్న కాజాకు తెలియదా అని ప్రశ్నించారు. మేము ఒరిజినల్ సాయిబులమని వారిలాగా బీసీ డీ సర్టిఫికెట్లు పొందిన సాయిబులం కాదని ఎద్దేవా చేశారు. తన తండ్రి తాతకు లేని కులం తనకు ఎలా వచ్చిందని సమాధానం కాజా చెప్పాలని హన్ను డిమాండ్ చేశారు. బ్రాహ్మణుల పొలాలను ఆక్రమించలేదని వారి పొలాలను సక్రమంగా కొనుక్కుని రిజిస్ట్రేషన్ చేయించుకున్నామని చెప్పారు. కాజా తండ్రి తెల్లవారుజామునే లేగిసి గత 30 ఏళ్లుగా సైకిల్ పై వ్యాపారం చేసేవాడని ఊళ్లో ఎక్కడ చచ్చిపోయిన కోళ్లు ఉంటే ఆ కోళ్లను పోగు చేసుకుని పక్క ఊరు తీసుకెళ్లి అమ్మేవాడని అన్నారు. పాలకేంద్రం గురించి అడిగే అర్హత కాజాకు లేదని వైసిపి అధికారంలో ఉన్నప్పుడు జోగి రమేష్ హయాంలో గుడ్లవల్లేరు చెందిన ఒక వ్యక్తిని అడ్డం పెట్టుకుని మట్టి మైనింగ్ పేకాటలు ఇటువంటి ప్రోత్సహించింది నీవు కాదా అని కాజాని సూటిగా ప్రశ్నించారు. అలాగే తమ వార్డులో ఉన్న స్కూలు గురించి మాట్లాడే ముందు పూర్తి వివరాలు తెలుసుకునే మాట్లాడాలని శిథిలావస్థలో ఉన్న స్కూలు తొలగించింది నిజం కాదా అని తెలిపారు. 301 సర్వేనెంబర్ పై తామర చెరువు ఉందని తామర చరువు ప్రాంతంలో స్కూళ్లను ఎలా నిర్మిస్తారని దానికి కోర్టు నిషేధాలు ఉన్నాయని ఈ మాత్రం కాజాకు తెలియదా అని పేర్కొన్నారు. ఆనాడు జనసేన పార్టీలో ఎడ్లపల్లి ఉన్నప్పుడు పైడమ్మ పల్లోటి లేబెట్ లో సందర్భించింది నిజమేనని కానీ ఎక్కడ పదవలు వేసుకుని వెళ్లిన దాఖలాలు లేవని తెలిపారు. అనంతరం పట్టణ టిడిపి అధ్యక్షుడు శ్యామలయ మాట్లాడుతూ శిలాఫలకాల గురించి మున్సిపల్ వైస్ చైర్మన్ కాజా పదేపదే మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు.



ఇటీవల వైసిపి పాలనలో 30 లక్షల రూపాయల గ్రాండ్ కు సంబంధించిన శిలాఫలకం స్థానిక తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వ ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ పేరు వేసి ఆయనకు తెలియజేయకుండా ప్రారంభోత్సవం చేయడం ఎంతవరకు సమంజసం అని వెల్లడించారు. ఆ ప్రారంభోత్సవ సమయంలో స్థానిక ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్కు అసెంబ్లీ సమావేశాలు ఉంటే అసెంబ్లీ సమావేశాలు ఉన్న సమయంలో ఎటువంటి ప్రారంభోత్సవాలు చేయకూడదని ముఖ్య అతిథి రాకుండా ఎలా ప్రారంభోత్సవాలు చేస్తారని ఆ మాత్రం వైసిపి పాలకవర్గం వారికి తెలియదా అని అన్నారు. ఈ కార్యక్రమంలో కమ్మగంటి బాబు, వాహబ్ ఖాన్, పరస జితేంద్ర, దాదా, అజయ్, కదీర్, ప్రసాదు తదితరులు ఉన్నారు.

## నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక



విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ : ప్రజల సమస్యలను తెలుసుకొని వాటిని వెంటనే పరిష్కరించే దిశగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను ఈ సోమవారం కూడా విజయవాడ నగరపాలక సంస్థ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంతో పాటు జోనల్ కార్యాలయంలో కూడా నిర్వహిస్తున్నట్లు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. విజయవాడ నగరపాలక సంస్థ కు సంబంధించిన సమస్యలన్నీ ప్రజలు తమ దగ్గరలోని కార్యాలయంలో సంప్రదించవచ్చని ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 1:00 వరకు ఫిర్యాదులను స్వీకరిస్తారని అధికారులందరూ జోనల్ కార్యాలయలలో తో పాటు ప్రధాన కార్యాలయంలో కూడా అందుబాటులో ఉంటారని, కావున ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## ఈ నెల 13న పీజీఆర్ఎస్



విజయవాడ, మేజర్ న్యూస్ : ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) కార్యక్రమాన్ని ఈ నెల 13వ తేదీ సోమవారం నాడు యథావిధిగా నిర్వహించనున్నట్లు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ ఓ ప్రకటనలో తెలియజేశారు. స్థానిక కలెక్టరేట్లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో సోమవారం ఉదయం 10 గంటల నుంచి ప్రజలనుంచి ఫిర్యాదులను స్వీకరిస్తామని తెలిపారు. కలెక్టరేట్, డివిజన్, మునిసిపల్, మండల కేంద్రాల్లో సంబంధిత అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. అదేవిధంగా అర్జీదారులు తమ అర్జీలను Meekosam.ap.gov.in వెబ్సైట్లో నమోదు చేసుకోవచ్చని.. నమోదైన అర్జీల స్థితి, సంబంధిత సమాచారం తెలుసుకునేందుకు 1100 కి నేరుగా కాల్ చేయవచ్చన్నారు.

## నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక - మీకోసం...

### జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



మచిలీపట్నం మేజర్ న్యూస్ : ఈ నెల 13వ తేదీ సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం 10:30 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక – మీకోసం (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలకు పాలనను మరింత చేరువ చేయడానికి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మండల, మున్సిపల్ స్థాయిలకు ప్రభుత్వం వికేంద్రీకరించినట్లు కలెక్టర్ తెలిపారు.ఇందులో భాగంగానే జిల్లా కేంద్రంతో పాటు అన్ని డివిజన్, మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా సమస్యల పరిష్కార వేదిక– మీకోసం కార్యక్రమం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వివరించారు.అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో అందజేయవచ్చన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక – మీకోసం కాల్ సెంటర్ నంబర్ 1100 కు ప్రజలు ఎవరైనా సరే కాల్ చేసి అర్జీ నమోదు చేసుకోవడంతోపాటు వారి అర్జీ స్థితిని తెలుసుకోవచ్చన్నారు. అలాగే అర్జీదారులు meekosam.ap.gov.in వెబ్ సైట్ లో వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. కావున ప్రజలు ఈ విషయాన్ని గమనించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా జిల్లా కలెక్టర్ కోరారు.


విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య నందు నందిగామ టౌన్, నందిగామ రూరల్, కంచికచర్ల, వీరులపాడు, చందర్లపాడు మండలాల్లో పని చేయుటకు విలేకరులు కావలెను.

ఇట్లు ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో

ఫోన్ : 9642 980 999